## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.28-06-2021 సోమవారం సాయంత్రం గం.03-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 26-06-2021. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/1- విజయవాడ నగరపాలక సంస్థ, ప్రస్తుతం ఉన్న వెహికల్ డిపో కార్యాలయమునకు ఇటీవల వార్డ్ సదుపాయాల కార్యదర్శులు, వార్డ్ పారిశుద్ధ్యం మరియు పర్యావరణ కార్యదర్శి వాహన డిపోలో పనిచేయడానికి కేటాయించారు. ఈ కోవిడ్ పరిస్థితిలో ఉన్న నాలుగు గదులలో సిబ్బందితో పనిచేయడం కష్టంగా ఉన్నది మరియు పాత ఫైల్స్ భద్రపరుచుటకు గాను విడిగా రికార్డు గది లేదు.

ప్రస్తుతం ఉన్న వెహికల్ డిపో కార్యాలయానికి మొదటి అంతస్తును నిర్మించాలని ఉన్నత అధికారులు ఆదేశించినారు. అధికారుల ఆదేశాల మేరకు “విజయవాడ నగరపాలక సంస్థ, వెహికల్ డిపో కార్యాలయంలో మొదటి అంతస్తు నిర్మాణం” కొరకు **SSR** ప్రకారముగా అంచనాలను తయారు చేయగా రూ.**40,76,000**/- వచ్చినది.

కావున “విజయవాడ నగరపాలక సంస్థ, వెహికల్ డిపో కార్యాలయంలో మొదటి అంతస్తు నిర్మాణం” కొరకు అగు అంచనా వ్యయం రూ.**40,76,000**/-, నగరపాలక సంస్థ, సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

**(**ఆర్. సి. వి1-101492/2021)

**2/2-** విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపోకు చెందిన ఈ క్రింద చూపిన పాత **మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు, ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు, మరియు పనికిరాని మడ్ ఆయిల్** ను ఈ క్రింద చూపబడిన విధముగా టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ ద్వారా వేలము వేయుట జరిగినది.

| సీరియల్ నెంబర్ | వివరములు | సుమారు పరిమాణం | వాహన వినియోగం | మొత్తం నెంబర్లు/కిలోలు | ఒక్కింటికి రేటు | మొత్తం విలువ రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | **పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు** | 10.00 x 20.00 | **Big Tippers** | 138 | 433 | 59809 |
| | | 16.9 X 28.00 | **JCB Rear** | 11 | 615 | 6764 |
| | | 6.00 X 16 | **Jeep** | 10 | 300 | 3003 |
| | | 8.25 X 16.00 | **Dumper Placers** | 107 | 312 | 33427 |
| | | 10 X 16.5 | **Bob Cat** | 23 | 300 | 6907 |
| | | | మొత్తము టైర్లు | **289** | | 1,09,910/- |
| | | | | | మొత్తము విలువ | **1,10,000.00** |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **2** | **ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు** | 150AH, ప్రతి బ్యాటరీ బరువు | 28 కిలోలు | 7 | 85 | 16660 |
| | | 100AH, ప్రతి బ్యాటరీ బరువు | 18 కిలోలు | 35 | 85 | 53550 |
| | | 80AH, ప్రతి బ్యాటరీ బరువు | 8 కిలోలు | 36 | 85 | 24480 |
| | | 40AH, ప్రతి బ్యాటరీ బరువు | 6 కిలోలు | 2 | 85 | 1020 |
| | | | మొత్తము బ్యాటరీలు | **80** | | |
| | | | | | మొత్తము విలువ | **96,000.00** |
| **3** | **పనికిరాని మడ్ ఆయిల్** | 5 నెంబర్లు డ్రంలు (ఒక్కొక్క డ్రం 200 లీటర్లు) | 1000 లీటర్లు | | 25 | 25000 |
| | | | | | మొత్తము విలువ | **25,000.00** |
| | | | | | మొత్తము విలువ | **2,31,000.00** |

పైన చూపిన సామాగ్రిని టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించుటకు టెండర్లు పిలవడం జరిగినది. ది.29.12.2020 సాయంత్రం 4 గం.లకు టెండర్లు మరియు ఓపెన్ ఆక్షన్ వెహికల్ డిపో లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-IV గారి ఛాంబర్ నందు ఈ దిగువ పేర్కొనబడిన టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ కమిటీ సభ్యులు

| | | |
|---|---|---|
| 1 | Sri E. Ashok Mourya | Examiner of Accounts, Member |
| 2 | Sri K. S. Rama Murthy | Superintending Engineer (Projects) |
| 3 | Sri A. Sridhar | Estate Officer I/c, Member |
| 4 | Sri V. Chandra Sekhar | Executive Engineer–IV (Vehicles) Member–Cum–Convener |

ది. 29.12.2020 సాయంత్రం 4 గం.లకు టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ నందు ఈ క్రింద చూపబడిన విధముగా రేట్లను కోట్ చేయుట జరిగినది.

**1. పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు (289 నెంబర్లు)**

వి.యమ్.సి. నిరాశ విలువ: రూ.**1,10,000/-**

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 1 | M/s Siva Traders, | 1,26,000/- | 90,000/- | | | |
| **2** | **Sri. Syed Ismail** | **1,57,000/-** | 1,10,100/- | **1,57,000/-** | | |
| 3 | Sri..Jeelani Ispat | ---- | 60,000/- | | | |
| 4 | M/s.Sana Traders | 1,27,000/- | 1,15,000/- | | | |
| 5 | M/s.A.K.Tradres, | --- | 1,00,000/- | | | |
| 6 | Sri Bora Prasad | 1,25,000/- | 45,000/- | | | |
| 7 | M/s.Sufi Steels | 1,28,000/- | 1,12,000/- | | | |

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 8 | M/s.S.F Steels | 1,52,000/- | 1,10,700/- | | | |
| 9 | Sri Sk.Jhani | ---- | 80,000/- | | | |
| 10 | M/s.Ganesh Steels | ---- | 70,000/- | | | |
| 11 | Sri MSRK Reddy | ---- | 1,30,000/- | | | |
| 12 | Sri K.Srinivas | 1,41,000/- | 1,21,600/- | | | |
| 13 | Arshad Tyres | ---- | 1,15,099/- | | | |

పై ఐటంనకు వేలం పాట నందు శ్రీ సయ్యద్ ఇస్మాయిల్, విజయవాడ అత్యధిక టెండర్ రేటు రూ.1,57,000/- ను కోట్ చేసినారు. మరియు సీల్డు టెండర్లు నందు M/s. యం.ఎస్.ఆర్.కె.రెడ్డి రూ.1,30,000/- ను కోట్ చేసినారు. కమిటి వారు అత్యధిక రేటును ఆఫర్ చేసిన శ్రీ సయ్యద్ ఇస్మాయిల్, విజయవాడ వారికి పై మెటీరియల్స్ ను ఇచ్చుటకు సిఫార్స్ చేసినారు.

**2. ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు (80 నెంబర్లు)**

**నిరాశ విలువ: రూ.96,000/-**

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 1 | M/s Siva Traders, | 1,55,000/- | 1,00,000/- | | | |
| **2** | **Sri Syed Ismail** | **1,60,000/-** | 97,500/- | **1,60,000/-** | | |
| 3 | Sri Jeelani Ispat | ---- | 80,000/- | | | |
| 4 | M/s.Sana Traders | 1,35,000/- | 1,00,000/- | | | |
| 5 | M/s.A.K.Tradres, | --- | 85,000/- | | | |
| 6 | Sri Bora Prasad | 1,53,000/- | 44,000/- | | | |
| 7 | M/s.Sufi Steels | --- | 99,999/- | | | |
| 8 | M/s.S.F Steels | 1,58,000/- | 98,200/- | | | |
| 9 | Sri Sk.Jhani | ---- | 98,000/- | | | |
| 10 | M/s.Ganesh Steels | ---- | 80,000/- | | | |
| 11 | Sri MSRK Reddy | ---- | 1,25,000/- | | | |
| 12 | Sri K.Srinivas | ---- | 1,06,100/- | | | |
| 13 | Teams Power Solutions | ---- | 1,25,786/- | | | |

పై ఐటంనకు వేలం పాట నందు శ్రీ సయ్యద్ ఇస్మాయిల్, విజయవాడ అత్యధిక టెండర్ రేటు రూ.1,60,000/- ను కోట్ చేసినారు మరియు సీల్డు టెండర్లు నందు M/s. టీమ్స్ పవర్ సొల్యూషన్స్ రూ.1,25,786/- ను కోట్ చేసినారు. కమిటీ వారు అత్యధిక రేటు ఆఫర్ చేసిన శ్రీ సయ్యద్ ఇస్మాయిల్, విజయవాడ వారికి పై మెటీరియల్స్ ను ఇచ్చుటకు సిఫార్స్ చేసినారు.

**3. పనికిరాని మడ్ ఆయిల్ (1000 లీటర్లు- 5డ్రంలు)**

నిరాశ విలువ: రూ.**25,000/-**

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 1 | M/s.Ganesh Steels | ---- | 6,000/- | | | |
| **2** | **Sri K.Srinivas** | **25,100/-** | **26,100/-** | | **26,100/-** | |

పై ఐటంనకు వేలం పాట నందు శ్రీ కె.శ్రీనివాస్, విజయవాడ రూ.25,100/- ను కోట్ చేసినారు మరియు సీల్డు టెండర్లు యందు శ్రీ కె.శ్రీనివాస్, విజయవాడ అత్యధిక టెండర్ రేటు రూ.26,100/- కోట్ చేసినారు. కమిటి వారు అత్యధిక రేటును ఆఫర్ చేసిన శ్రీ కె.శ్రీనివాస్, విజయవాడ వారికి పై మెటీరియల్స్ ను ఇచ్చుటకు సిఫార్స్ చేసినారు.

కావున ఈ దిగువ **"పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు, ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు, మరియు పనికిరాని మడ్ ఆయిల్"** ను టెండర్ మరియు వేలము కమిటీ వారు ఈ క్రింది సుచించిన విధముగా టెండర్ కమ్ ఆక్షన్ ద్వారా వచ్చిన గరిష్ట ధర కోట్ చేసిన టెండర్ / పాటదారుడు నకు ఖరారు చేసి వర్క్ ఆర్డర్ ఇచ్చుటకు సిఫార్స్ చేసినారు.

| వరుస సంఖ్య (1) | వివరములు (2) | పరిమాణం (3) | నిరాశ విలువ (4) | ఓపెన్ ఆక్షన్ నందు అత్యధిక రేటు కోట్ చేసిన విలువ రూ. (5) | సీల్డ్ టెండర్ నందు అత్యధిక రేటు కోట్ చేసిన విలువ రూ. (6) | అత్యధిక పాటదారులు మరియు కోట్ చేసిన విలువ రూ. (7) |
|---|---|---|---|---|---|---|
| 1. | **పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు** | 289 నెంబర్లు | 1,10,000/- | **1,57,000/-** | 1,30,000/- | శ్రీ సయ్యద్. ఇస్మాయిల్ రూ.1,57,000/- |
| 2. | **ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు** | 80 నెంబర్లు | 96,000/- | **1,60,000/-** | 1,25,786/- | శ్రీ సయ్యద్. ఇస్మాయిల్ రూ.1,60,000/- |
| 3. | **పనికిరాని మడ్ ఆయిల్ 5 డ్రంలు** | 1,000 లీటర్లు | 25,000/- | 25,100/- | **26,100/-** | శ్రీ. కె.శ్రీనివాస్ రూ.26,100/- |

కావున సదరు **"పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు, ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు, మరియు పనికిరాని మడ్ ఆయిల్"**ను పైన పేర్కొనబడిన విధముగా వరుస నెం.1, 2 & 3 స్క్రాప్ మెటీరియల్స్ ను వాటి ఎదురుగా పేర్కొనబడిన ఎక్కువ ధరను కోట్ చేసిన టెండర్ / పాటదారుడు నకు ఖరారు చేసి వర్క్ ఆర్డర్ ఇచ్చుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది.

(Rc.V1-119960/20)

3/3- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రామరాజ్యనగర్, విద్యాధరపురము నందు డాక్టరు ఆర్.స్వర్ణలత, ఎం.బి.బి.ఎస్ కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచున్నారు. సదరు ఎం.బి.బి.ఎస్ డాక్టరు గారికి స్థాయి సంఘము వారి తీర్మానము నెం.04, తేది.22-06-2019 ప్రకారము నెలకు రూ.27,000/-లు గౌరవ వేతనము చెల్లించడము జరుగుచున్నది.

ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.12, Dt.28-01-2019 ప్రకారము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పని చేయుచున్న కాంట్రాక్టు సిబ్బందికి 2015 (PRC) ప్రకారము ది.01-04-2019 నుండి మినిమం స్కేల్ వర్తింప చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారము సదరు మెడికల్ ఆఫీసర్ ఎం.బి.బి.ఎస్ గారి యొక్క టైం స్కేల్ రూ.37,100 – 91,450.

సదరు, ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రామరాజ్యనర్ విద్యాధరపురము నందు కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచున్నడాక్టరు ఆర్.స్వర్ణలత, ఎం.బి.బి.ఎస్ గారికి కూడా G.O.Ms.No.12, Dt.28-01-2019 ప్రకారము నెలకు రూ.37,100/-లు కనీస టైం స్కేల్ ను గౌరవ వేతనముగా చెల్లించు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-101598/2021)

4/4- విజయవాడ నగరపాలక సంస్థలో 4 హెల్త్ విజిటర్ పోస్టులు మంజూరు కాబడియున్నవి. అందు ది.31-12-2020న శ్రీమతి వి.వి రమ, హెల్త్ విజిటర్ వారు పదవీ విరమణ చేసియున్నందున ఒక ఖాళీ ఏర్పడినది.

సదరు ఒక హెల్త్ విజిటర్ పోస్ట్ మెటర్నిటీ అసిస్టెంట్ కేడర్ నందు భర్తీ చేయుటకు గాను తాత్కాలిక సీనియారిటీ లిస్టు తయారు చేసి అభ్యంతరములు కోరడమైనది. సదరు సీనియారిటీ లిస్టుపై ఎలాంటి అభ్యంతరములు వచ్చి యుండలేదు.

కావున, సదరు హెల్త్ విజిటర్ పోస్ట్ కు ప్రమోషన్ ఇచ్చుటకుగాను మెటర్నిటీ అసిస్టెంట్ గా పని చేయుచూ హెల్త్ విజిటర్ ట్రైనింగ్ పూర్తి చేయవలెను. సదరు తాత్కాలిక సీనియారిటీ నందు శ్రీమతి ఎల్.పద్మ కుమారి, సీనియర్ అయినందున మరియు ది.12-10-2009 నుండి ది.22-11-2009 వరకు 6 వారముల పాటు గుంటూరు నందు హెల్త్ విజిటర్ శిక్షణ పొంది యున్నందున శ్రీమతి ఎల్.పద్మ కుమారి, మెటర్నిటీ అసిస్టెంట్ గారికి హెల్త్ విజిటర్ గా 22460-640-23740-700-25840-760-28120-820-30580-880-33220-950-36070-1030-39160-1110-42490-1190-46060-1270-49870-1360-53950-1460-58330-1560-63010-1660-66330 స్కేలు నందు పదోన్నతి కల్పించు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-109839/2018)

5/5- ఎండోమెంట్ మినిస్టర్ గారి డి.ఓ. లెటర్ నెం.480/ఎం(ఎండోమెంట్)/సి.ఓ/2021, తేది.16.01.2021 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ క్రొత్త 41వ డివిజన్ ముస్లిం బరియల్ గ్రౌండ్ నందు వాచ్ మాన్ రూమ్, పాత్-వే మరియు ప్రస్తుతం వున్న కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచవలసినదిగా ఆదేశించటమైనది. మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు ఆ ప్రాంతమును సందర్శించినపుడు అక్కడ ముస్లిం బరియల్ గ్రౌండ్ లోకి వెళ్ళుటకు సరైన దారి లేదు మరియు ప్రస్తుతం వున్న కాంపౌండ్ వాల్ లో లెవెల్ లో వున్నది. కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచవలసిన ఆవశ్యకత వున్నది.

ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు “విజయవాడ నగరపాలక సంస్థ క్రొత్త 41వ డివిజన్ ముస్లిం బరియల్ గ్రౌండ్ నందు వాచ్ మాన్ రూమ్, పాత్-వే మరియు ప్రస్తుతం వున్న కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచుటకు” గాను అంచనా మొత్తము రూ.37.22 లక్షలు 2020-21 SSR ప్రకారము తయారు చేయటమైనది.

సదరు పనికి సంబధించిన అంచనాలు రూ.37.22 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పాలనాపరమైన ఆమోదము కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుచడమైనది.

(ఆర్.సి.ఇ6-101450/2021)

6/6- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము పరిధిలోని 21 వార్డు నందు ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పేరుతో గల ఆస్థి అసెస్మెంట్ నెం.22125A నకు గతములో గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.552 M.A., తేది.25-10-1994 ప్రకారము ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇచ్చియున్నారని, ప్రస్తుతము నూతనముగా నిర్మించిన సదరు ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నకు ఆస్థిపన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా కోరినారు.

గతములో గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.552 M.A, Dt.25-10-1994 అనుసరించి స్థాయి సంఘము వారి తీర్మానము నెం.1045, Dt.11-04-2002 ప్రకారము ఈ కార్యాలయపు ఉత్తర్వులు నెం.Rc.No.Ac.II/A8-542/2002, Dt.24-04-2002 నందు అసెస్మెంట్ నెం.22125A, ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నకు ది.01-04-1995 నుండి ఆస్థి పన్ను రూ.3572/-లు మినహాయింపు ఇచ్చియున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పాత భవనమును కూల్చి వేసి, క్రొత్తగా స్టిల్ట్ G.F+2 భవనమును నిర్మించినారు. సదరు భవనమునకు అసెస్మెంట్ నెం.1073090529 ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పేరుతో 1-04-2019 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.24,405/-లు చొప్పున ఆస్థిపన్ను విధించబడినది.

ఎంప్లాయిస్ మరియు టీచర్స్ ఫెడరేషన్ కు చెందిన భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.552 M.A. Dt.25-10-1994 నందు షాపింగ్ కాంప్లెక్సులతో కూడిన కమర్షియల్ కాంప్లెక్సులకు/టీచర్స్ అసోసియేషన్ భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

కావున ప్రభుత్వ ఉత్తర్వులు నెం.552 M.A., తేది.25-10-1994 ననుసరించి సదరు ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అసెస్మెంట్ నెం.1073090529 నకు ఆస్థిపన్ను రూ.24,405/- లు ది.01-04-2019 అర్ధ సంవత్సరము నుండి ఆస్థిపన్ను మినహాయింపు ఇచ్చుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.AC.II/A5-142326/2020)

7/7- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 కార్యాలయము పరిధిలోని 42వ వార్డు నందు గల అసెస్మెంట్ నెం.1073044455 & 1073044135 K D పోలిస్ రెస్ట్ హౌస్ పేరుతో గల రెండు భవనములకు మరియు 21A వార్డులోని అసెస్మెంట్ నెం.1073085738 పోలిస్ డార్మిటరి నకు విధించిన పెనాల్టీలను మాఫీ చేయవలసినదిగా కమీషనరు ఆఫ్ పోలీసు, విజయవాడ సిటీ వారు కోరినారు.

విజయవాడ నగరపాలక సంస్థ కంప్యూటరు డేటా బేస్ ను పరిశీలించగా సర్కిల్-2 కార్యాలయము పరిధిలో 3 అసెస్మెంట్ నంబర్లు వున్నవి. అందు ఈ దిగువ పట్టికలో తెలిపిన ప్రకారము ఆస్థి పన్ను చెల్లించనందున సదరు అసెస్మెంట్ ల పై వడ్డీ విధించబడి వున్నది.

| Asst.No 1073044455 | K.D. POLICE REST HOUSE(HOTEL) | | | |
|---|---|---|---|---|
| Period | Tax | Tax Paid | Balance Tax to be paid | Late Payment Penalty |
| 2019-2020-1 | 28,759 | 3,010 | 25,749 | 10,300 |
| 2019-2020-2 | 28,759 | 0 | 28,759 | 8,050 |
| 2020-2021-1 | 28,759 | 0 | 28,759 | 4,025 |
| 2020-2021-2 | 28,759 | 0 | 28,759 | 1,150 |
| Total: | 1,15,036 | 3,010 | 112,026 | 23,525 |

| Asst.No. 1073044135 | K.D.POLICE REST HOUSE | | | |
|---|---|---|---|---|
| Period | Tax | Already Paid Tax | Balance Tax to be paid | Late Payment Penalty |
| 2018-2019-2 | 11,583 | 10,475 | 1,108 | 572 |
| 2019-2020-1 | 11,583 | 0 | 11,583 | 4,640 |
| 2019-2020-2 | 11,583 | 0 | 11,583 | 3,248 |
| 2020-2021-1 | 11,583 | 0 | 11,583 | 1,624 |
| 2020-2021-2 | 11,583 | 0 | 11,583 | 464 |
| Total: | 57,915 | 10,475 | 47,440 | 10,548 |

| Asst.No.1073085738 | POLICE DORMITORY | | | |
|---|---|---|---|---|
| Period | Tax | Tax Already paid | Balance Tax to be paid | Late Payment Penalty |
| 2015-2016-2 | 65,175 | 54,299 | 10,876 | 7,848 |
| 2016-2017-1 | 65,175 | | 65,175 | 70,272 |
| 2016-2017-2 | 65,175 | | 65,175 | 62,502 |
| 2017-2018-1 | 65,175 | | 65,175 | 54,732 |
| 2017-2018-2 | 65,175 | | 65,175 | 49,552 |
| 2018-2019-1 | 65,175 | | 65,175 | 41,728 |
| 2018-2019-2 | 65,175 | | 65,175 | 33,904 |
| 2019-2020-1 | 65,175 | | 65,175 | 26,080 |
| 2019-2020-2 | 65,175 | | 65,175 | 18,256 |
| 2020-2021-1 | 65,175 | | 65,175 | 9,128 |
| 2020-2021-2 | 65,175 | | 65,175 | 2,608 |
| TOTAL | 7,16,925 | 54,299 | 6,62,626 | 3,76,610 |

మరియు అసెస్మెంట్ నెం.1073085738 గల ఆస్థికి 2015-2016/2 నుండి 2020-21/2 వరకు చెల్లించవలసిన ఆస్థి పన్ను మొత్తము రూ.6,62,626/-లు చెక్కు నెం.239789 Dt.09-02-2021, యాక్సిస్ బ్యాంక్ ద్వారా తేది.11-02-2021 తేదిన విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లించినారు.

కావున పై పట్టికలో తెలిపిన ప్రకారము అసెస్మెంట్ నెం.1073044455 గల ఆస్థికి 2019-2020/1 నుండి 2020-21/2 వరకు పెనాల్టి Rs.23,525/-, Asst.No. 1073044135 గల ఆస్థికి 2018-2019/2 నుండి 2020-21/2 వరకు పెనాల్టి Rs.10,548/- మరియు

Asst.No.1073085738 గల ఆస్థికి 2015-2016/2 నుండి 2020-21/2 వరకు పెనాల్టి Rs.3,76,610/- మాఫీ చేయుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.AC-II/A5-121004/2020)

8/8- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల వివిధ స్కూళ్ళలోని విద్యార్ధినీ, విద్యార్ధులకు **యోగా టీచర్** శిక్షణ ఇచ్చుటకు గాను **రాజీవ్ సేవా సమైక్య** ద్వారా కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుచున్న యోగా ట్యూటర్ అయిన **శ్రీమతి టి.సూర్య చంద్రకుమారి** గారికి స్టాండింగ్ కమిటీ వారి తీర్మానము ప్రకారము నెలకు వేతనము రూ.18,000/- చెల్లించు చున్నాము. వీరి యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ది.31-03-2021 తో ముగియుచున్నది.

**శ్రీమతి టి.సూర్య చంద్రకుమారి , యోగా టీచర్** యొక్క సేవలు విజయవాడ నగరపాలక సంస్థ హై స్కూల్స్ నందు గల విద్యార్ధినీ, విద్యార్ధులకు ఆరోగ్యము మరియు చదువు నందు మంచి ఫలితములు సాధించుటకు యోగా ఉపయోగపడుచున్నందున ఈమె యొక్క సేవలు వినియోగించుటకు గాను ఈమె యొక్క కాంట్రాక్టు కాలపరిమితిని మరియొక 12 నెలల పాటు కొనసాగించుటకు గాను, ది.01-04-2021 నుండి 31-03-2022 వరకు మరియు నెలకు వేతనము రూ.18,000/- (18,000x12=2,16,000/-, E.P.F-25% & E.S.I.-4%) చొప్పున చెల్లించుటకుగాను మరియు ప్రస్తుతము అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారము కాంట్రాక్టు పొడిగించుటకు గాను మరియు ఈమె యొక్క గౌరవ వేతనము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను అనుమతి కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనను స్థాయీ సంఘము వారికి ఆమోదము కొరకు ఉంచడ మైనది.
(Rc.K2-160738/2010)

9/9- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధికి సమీపంలోని వై.ఎస్.ఆర్ కాలనీ (జక్కంపూడి హౌసింగ్ కాలనీ) నందు JNNURM నిధులతో నిర్మించిన 253 బ్లాకుల నందు ఏర్పాటు చేసిన సింటేక్స్ వాటర్ టాంకులు సుమారుగా 100 వరకు పగిలిపోయి నీరు వృధా అవటం వలన అక్కడ ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడుచున్నారని కావున వెంటనే వాటి స్థానములో క్రొత్తవి ఏర్పాటు చేయవలసినదిగా గౌరవనీయులైన మైలవరం శాసన సభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ గారు లేఖ ద్వారా కోరినారు. కావున వై.ఎస్.ఆర్ కాలనీ (జక్కంపూడి హౌసింగ్ కాలనీ) నందు 3000 లిటర్స్ క్యాపసిట్ గల సింటేక్స్ వాటర్ స్టోరేజి టాంకు ఏర్పాటు చేయుటకు గాను 2019-2020 SoR రేట్ల ననుసరించి రూ.18,92,000/- తో అంచనాలు తయారు చేయటమైనది. సదరు మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ నిధుల నుంచి ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించటమైనది. మరియు జక్కంపూడి హౌసింగ్ కాలనీ మైలవరం అసెంబ్లీ నియోజకవర్గమునకు వచ్చిననియు మరియు అచ్చట నిర్మించిన హౌసింగ్ కాలనీ JNNURM నిధులతో విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా నిర్మించి పట్టణములో ఆక్రమణలు తొలగించినప్పుడు మరియు పట్టణము నందు స్వగృహము లేని పేదలకు అచ్చట నివాసము

కల్పించి వారికి కావలసిన నీటి సరఫరా, రోడ్లు, డ్రైన్లు మొదలగు సౌకర్యములు నగరపాలక సంస్థ నిధుల నుండే మెయిన్ టెనెన్సు చేయుచున్నందున జక్కంపూడి హౌసింగ్ కాలనీ లోని గృహములకు (100 సెం) సింటెక్స్ వాటర్ టాంకులు ఏర్పాటు చేయుటకు అంచనా మొత్తము రూ.18,92,000/- మంజూరు చేయుచు టెండరుదారుడైన దాసరి శ్రీనివాస్ టెండర్ ను 4% ఎక్కువకు అనగా రూ.19,18,995/- కేటాయించుటకు గాను స్టాండింగ్ కమిటి వారి ఆమోదమును కోరడమైనది.

(Rc.E6-118753/2020)

10/10- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు కృష్ణ నదిలోని నీరు వర్షాకాలంలో మరియు వరద వచ్చినప్పుడు నీటిలో టర్బిడిటి ఎక్కువ వుండటం జరుగుతున్నది. నీటిలోని టర్బిడిటి తగ్గించటానికి హెడ్ వాటర్ వర్క్స్ నందు ఆలమ్ ను వినియోగించి టర్బిడిటి తొలగించుట జరుగుచున్నది. ఇప్పుడు హెడ్ వాటర్ వర్క్స్ నందు కొత్తగా 5 యం.జి.డి ప్లాంట్ నిర్మాణము జరిగినది కనుక ఎక్కువగా ఆలమ్ కావలసి వున్నది. దీనివలన నీటిలోని టార్బిటి సుమారుగా 80 NTU నుండి 100 NTU వున్నది మరియు ఆలమ్ వినియోగము 5 MT నుండి 8 MT రోజికి నీటిలోని టర్బిడిటిచే తగ్గటుగా వినియోగించుట జరుచున్నది. ఇప్పుడు 80 MT స్టాక్ వున్నది ఇప్పుడు వున్న టర్బిడిటికి తగ్గటుగా దీనిని 40 రోజులు వాడవచ్చును. ఇది కాకుండా 400 MT ఆలమ్ రాబోవు వర్షాకాలం అవసరమగును.

కావున నగరపాలక సంస్ద నందు గల హెడ్ వాటర్ వర్క్స్ నకు ఆలమ్ అవసరమైయున్న 400 మెట్రిక్ టన్నుల ఆలమ్ (పటిక) నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.45,78,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2021-22 జనరల్ బడ్జెట్ O/M వాటర్ సప్లై నందు చేపట్టుటకు స్థాయి సంఘము వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది. మరియు స్థాయీ సంఘము వారి ఆమోదమునకు లోబడి టెండర్లు పిలుచుటకు తీసుకోనబడిన చర్య ర్యాటిఫికేషన్ కోరుతూ సమర్పించడమైనది.

(ఆర్.సి.ఇ6-105728/2021)

11/11- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు నందు వాదించుటకు గాను, శ్రీ యం.మనోహర రెడ్డి, అడ్వకేట్ ను స్టాండింగ్ కౌన్సిల్ గా 3 సంవత్సరముల కాలమునకు నియమించుచూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.201 లా (జి) డిపార్టుమెంటు, తేది.02-08-2019లను రికార్డు చేసిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.20, తేది.11-09-2019ను మరియు విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన సర్వీస్ మేటర్స్ కోర్టు కేసులను వాదించుటకు గాను, శ్రీ డి. ఖాశిం సాహెబ్, అడ్వకేట్ ను స్టాండింగ్ కౌన్సిల్ గా 3 సంవత్సరముల కాలమునకు నియమించుచూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.266 లా (జి) డిపార్ట్మెంట్ తేది.01-10-2019లను రికార్డు చేసిన కౌన్సిల్ తీర్మానము నెం.80, తేది.21-12-2019 ను చదవడమైనది.

శ్రీ యం.మనోహర రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ వారు తేది.07-11-2019 గల లేఖలో రిట్ పిటీషన్స్, రిట్ అప్పీల్స్ , సి.ఆర్.పి., సి.యం.యస్.ఏ లకు రూ.7,500/-ల చొప్పున, కంటెంప్ట్ కేసులకు రూ.15,000/- లు, బదిలీ చేసిన కేసులకు రూ.5,000/-లు, అడ్మిషన్ స్టేజీ నందు డిస్పోస్ అయిన కేసులకు రూ.7,500/- లు, కేవియట్ పేటిషన్ ఫైలు చేయుటకు రూ.5,000/- లు మరియు అప్పీల్ సూట్ లు, సెకండ్ అప్పీల్స్ కు అడ్వకేట్ ఫీజ్ రూల్స్ ప్రకారము చెల్లించవలసినదిగా కోరియున్నారు. అదే విధముగా శ్రీ డి. ఖాశిం సాహెబ్, స్టాండింగ్ కౌన్సిల్ వారు కూడా పీజులు చెల్లించవలసినదిగా కోరియున్నారు.

అందుపై, క్రొత్త స్టాండింగ్ కౌన్సిల్స్ వారు కోరిన ప్రకారము ఫీజుల రేట్లు పెంచు విషయము నిర్ణయించు వరకు శ్రీ యం. బాలాజీ, గత స్టాండింగ్ కౌన్సిల్ గారికి చెల్లించిన ప్రకారము చెల్లించుటకు గాను ఆమోదించిన స్థాయి సంఘము వారి తీర్మానము నెం.2020-2021/116, తేది.19-12-2020 ను చదవడమైనది.

శ్రీ యం.మనోహర్ రెడ్డి మరియు శ్రీ డి.ఖాశిం సాహెబ్, స్టాండింగ్ కౌన్సిల్స్ వారు చార్జ్ తీసుకున్న నాటినుంచి ఈ దిగువ నమోదు చేసిన టేబుల్ నందు వారు కోరిన ప్రకారము ఫీజులను ఫిక్స్ చేసి మరియు ఇప్పటి వరకు చెల్లించిన వాటికి కూడా డిఫరెన్స్ అమౌంట్ లను చెల్లించవలసినదిగా పదే పదే కోరుచున్నారు.

| వరుస. నెం. | కేసుల వివరములు | స్టాండింగ్ కౌన్సిల్స్ వారు ప్రతిపాదించిన ఫీజు రూ. | స్థాయి సంఘము వారి తీర్మానము ప్రకారము గత స్టాండింగ్ కౌన్సిల్ వారికీ చెల్లించిన రూ. | డిఫరెన్స్ మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | గత స్టాండింగ్ కౌన్సిల్స్ వారి నుండి ట్రాన్స్ఫర్ అయిన కేసులకు | 5,000/- | 3,000/- | 2,000/- |
| 2 | చార్జ్ తీసుకొనిన నాటి నుండి క్రొత్త కేసులకు (రిట్ పిటీషన్స్, రిట్ అప్పీల్స్ , సి.ఆర్.పి., సి.యం.యస్.ఏ) | 7,500/- | 5,000/- | 2,500/- |
| 3 | అప్పీల్ సూట్ లు, సెకండ్ అప్పీల్స్ లకు | అడ్వకేట్ ఫీజు రూల్స్ ప్రకారము (సూట్ వాల్యు) | అడ్వకేట్ ఫీజు రూల్స్ ప్రకారము (సూట్ వాల్యు) | ---- |
| 4 | కంటెంప్ట్ కేసులకు | 15,000/- | 10,000/- | 5,000/- |
| 5 | అడ్మిషన్ స్టేజీ యందు డిస్పోస్ అయిన కేసులకు | 7,500/- | 5,000/- | 2,500/- |
| 6 | కేవియట్ పేటిషన్ ఫైలు చేయుటకు | 5,000/- | 2,000/- | 3,000/- |

కావున, శ్రీ యం. మనోహర రెడ్డి మరియు శ్రీ డి.ఖాశిం సాహెబ్, క్రొత్త స్టాండింగ్ కౌన్సిల్స్ హై కోర్టు వారు కోరిన ప్రకారము ఫీజుల రేట్లు పెంచుటకు గాను, గతములో చెల్లించిన బిల్లులకు సంబంధిచి డిఫరెన్స్ మొత్తములను కూడా చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(Rc.L3-100011/18)

12/12- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II కార్యాలయము పరిధిలో 21వ వార్డులోని Door No.29-13-9, అసెస్మెంట్ నెం.1073090122 గల ఆస్థికి నీటి కుళాయి కనెక్షన్ HSC No.25/216 మరియు వాటర్ మీటర్ HSC No.22/485 అని రెండు నీటి పన్నులకు డిమాండు వచ్చుచున్నవని, వారు వాటర్ మీటర్ కు పన్ను చెల్లించుచున్నారని కావున అదనముగా వచ్చుచున్న వాటర్ టాప్ డిమాండును రద్దు చేయవలసినదిగా కోరినారు.

విజయవాడ నగరపాలక సంస్థ కంప్యూటర్ డేటాబేసును పరిశీలించగా 21వ వార్డులోని అసెస్మెంట్ నెం.1073090122 శ్రీమతి S.మల్లికాంబ పేరుతో గల ఆస్థికి గతములో HSC No.25/216 వాటర్ టాప్ కనెక్షన్ ఉన్నది. తదుపరి నీటి విభాగము వారు సదరు ఆస్థిని కమర్షియల్ గా వినియోగించుచున్నందున HSC No.22/485 వాటర్ మీటర్ ను అమర్చినారు. ఆస్థి యజమాని వాటర్ మీటర్ HSC No.22/485నకు నీటి చార్జీలు ది.31-03-2021 వరకు పూర్తిగా చెల్లించియున్నారు. మరియు అదనముగా ఉన్న వాటర్ టాప్ కనెక్షన్ కు 2016-2017/1 నుండి 2021-2022/2 వరకు రూ.60,468/-లు బకాయిలు ఉన్నవి.

మరియు అసెస్మెంట్ నెం.1073090122 గల ఆస్థిని శ్రీమతి S.మల్లికాంబ నుండి శ్రీమతి ఆళ్ళ వెంకట లక్ష్మి గారు కొనుగోలు చేసినారని వారి పేరున పేరు మార్పు చేయవలసినదిగా అర్జీని దాఖలు చేసినారు. ప్రస్తుతం ఉన్న ERP module ప్రకారము సదరు ఆస్థికి సంబంధించి ఇంటి పన్ను మరియు నీటి పన్ను బకాయిలు ఉన్నయెడల పేరు మార్పు చేయుటకు అవకాశము లేదు.

కావున సదరు శ్రీమతి S.మల్లికాంబ పేరున గల ఆస్థికి అదనముగా ఉన్న వాటర్ టాప్ కనెక్షన్ Old HSC No.25/216, New HSC No. 1073082701ను మరియు erroneous డిమాండు రూ.60,468/-ను రద్దు పరచుటకు ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.AC-II/A5-186451/2020)

13/13- విజయవాడ నగరపాలక సంస్థ లోని ప్రైవేట్ స్కూళ్ళు మరియు కాలేజి యాజమాన్యం వారు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా వారి నుండి గుర్తింపు ధృవపత్రము పొందుటకు గాను శానిటరీ సర్టిఫికేట్ మరియు నో-అబ్జెక్షన్ ధృవపత్రముల కొరకు అప్లై చేసుకొనుచున్నారు. సదరు వచ్చిన అప్లికేషన్లు తీసుకొని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ల రిమార్కుల కొరకు పంపుట జరుగును. సదరు శానిటరీ ఇన్స్పెక్టరు సంబంధిత స్కూలు /

కాలేజీలను పరిశీలించి నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్న యెడల యాజమాన్యం వారు కోరిన విధంగా శానిటరీ సర్టిఫికేట్ లేదా నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేయడం జరుగుచున్నది.

ప్రస్తుతం శానిటరీ సర్టిఫికేట్ జారీ చేయుటకు రూ.150/- మరియు నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేయుటకు రూ.500/- ఫీజు క్రింద వసూలు చేయడం జరుగుచున్నది. సదరు ఫీజు తక్కువగా ఉన్నందున పెంచవలసిన అవసరమున్నది. అందులకుగాను ఈ క్రింది చూపిన విధముగా పెంచుటకు గాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

| వివరములు | ప్రస్తుతం వసూలు చేయుచున్న ఫీజు రూ.లు | పెంచవలసిన ఫీజు రూ.లు |
|---|---|---|
| శానిటరీ ఇన్స్పెక్టర్ కొరకు | 150/- | 1000/- |
| నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్ కొరకు | 500/- | 3000/- |

(Rc.F9-107106/2021)

14/14- విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడుపబడుచున్న ఆయుర్వేదిక్ మరియు యునానీ ఆసుపత్రుల యందు పని చేయుచున్న అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్లు 11 మంది యొక్క సేవలు అత్యవసరమైనందున వారి యొక్క కాలపరిమితి ది.01-04-2021 నుండి ది.31-03-2022 వరకు పొడిగించవలసియున్నది.

సదరు 11 మంది కాంట్రాక్టు డాక్టర్లకు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.129/2020-21, dt.19-12-2020 ప్రకారము నెలకు ఒక్కొక్కరికీ రూ.37,100/- చొప్పున గౌరవ వేతనము చెల్లించుట జరుగుచున్నది.

స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.27, తేది.15-06-2020 ప్రకారము సదరు 11 మంది అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్లు ఒక సంవత్సరము పాటు 01-04-2020 నుండి 31-03-2021 వరకు కాంట్రాక్టు పొడిగించడమైనది. సదరు కాంట్రాక్టు కాలము ది.31-03-2021తో ముగిసినది. వారి యొక్క సేవలు అత్యవసమైనందున మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2021 నుండి ది.31-03-2022 వరకు పొడిగించవలసి యున్నది. సదరు 11 మంది సిబ్బందికి చెల్లించుచున్న వేతనములు ఈ దిగువున పేర్కొనబడినవి.

| క్రమ సంఖ్య | హోదా | మొత్తము పని చేయు సిబ్బంది గత స్థాయీ సంఘము వారు ఆమోదించినారు. | ప్రతి నెలా వారికి చెల్లించుచున్న వేతనము రూ. | 12 నెలలకు అవసరమగు వ్యయము రూ. |
|---|---|---|---|---|
| 1 | వైద్యులు | 11 | 37,100/- | 11 x 37,100 x 12 = 48,97,200/- |
| మొత్తము | | 11 | | 48,97,200/- |

ప్రస్తుతము పని చేయుచున్న 11 మంది అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్లు ది.01-04-2021 నుండి ది.31-03-2022 వరకు పొడిగించుటకు మరియు వేతనములు చెల్లించుటకు సంవత్సరమునకు అగు వ్యయము షుమారు రూ.48,97,200/-లను 2021-2022 సంవత్సరము బడ్జెట్ లో కాంట్రాక్టు సిబ్బంది వేతనము క్రింది చూపబడిన రూ.1,00,00,000 (210-10-11) ప్రొవిజను నుండి చెల్లించుటకు స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-157960/2016)

15/15- విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడుపబడుచున్న మాతా శిశురక్షణ కేంద్రములు 1) మునిసిపల్ మెటర్నిటీ హోమ్ రామరాజ్యనగర్ 2) మునిసిపల్ మెటర్నిటీ హోమ్ రాజీవ్ నగర్ 3) మునిసిపల్ మెటర్నిటీ హోమ్ కృష్ణలంక ఏరియాల నందు మూడు మెటర్నిటీ సెంటర్లలో వైద్య సేవలు అందించుటకు గాను ఈ క్రింది తెలిపిన 15 మంది సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిపై నియమించుట జరిగినది. ప్రతి సంవత్సరం స్థాయీ సంఘం వారి అనుమతితో కొనసాగించటం జరుగుచున్నది.

స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.117, తేది.12-02-2020 ప్రకారము సదరు 15 మంది సిబ్బందిని ఒక సంవత్సరము పాటు 01-04-2020 నుండి 31-03-2021 వరకు కాంట్రాక్టు పొడిగించడమైనది. సదరు కాంట్రాక్టు కాలము ది.31-03-2021తో ముగిసినది. వారి యొక్క సేవలు అత్యవసరమైనందున మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2021 నుండి ది.31-03-2022 వరకు పొడిగించవలసి యున్నది. సదరు 15 మంది సిబ్బందికి చెల్లించనున్న వేతనములు ఈ దిగువున పేర్కొనబడినవి.

| క్రమ సంఖ్య | హోదా | మొత్తముపనిచేయుసిబ్బందిగతస్థాయుసంఘమువారు ఆమోదించినారు | ప్రతి నెల వారికి చెల్లించుచున్న వేతనము రూ. | 12 నెలలకు అవసరమగు వ్యయము రూ. |
|---|---|---|---|---|
| 1 | వైద్యులు | 1 | 27,000/- | 1x27,000 x 12 =3,24,000/- |
| 2 | డెంటల్ అసిస్టెంట్ సర్జన్ | 3 | 35,000/- | 3x35,000x12 = 12,60,000/- |
| 3 | స్టాఫ్ నర్సులు | 3 | 25,000/- | 25,000x3x12 = 9,00,000/- |
| 4 | హెల్త్ అసిస్టెంట్స్ | 2 | 15,000/- | 2x15000x12 = 3,60,000/- |
| 5 | ల్యాబ్ టెక్నిషియన్ | 2 | 25,000/- | 2x25,000x12 = 6,00,000/- |

| | | | | |
|---|---|---|---|---|
| 7 | ఆయాలు | 1 | 15,000/- | 1x15,000x12 = 1,80,000/- |
| 8 | ల్యాబ్‌అటెండెంట్స్ | 3 | 20,000/- | 3x20,000x12 = 7,20,000/- |
| **మొత్తము** | | **15** | | **43,44,000/-** |

ప్రస్తుతము పని చేయుచున్న 15 మందికి కాంట్రాక్టు కాలపరిమితి ది.01-04-2021 నుండి ది.31-03-2022 వరకు పొడిగించుటకు మరియు వేతనములు చెల్లించుటకు సంవత్సరమునకు అగు వ్యయము షుమారు రూ.43,44,000/-లను 2021-2022 సంవత్సరము బడ్జెట్ లో కాంట్రాక్టు సిబ్బంది వేతనము క్రింది చూపబడిన రూ.1,00,00,000/- (210-10-11) ప్రొవిజన్ నుండి చెల్లించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F1-108726/2017)

16/16- కమీషనర్ మరియు డైరెక్టర్ అఫ్ మున్సిపాల్ అడ్మినిస్ట్రేటివ్ వారి ప్రభుత్వం సర్క్యులర్ నెం.ఆర్.ఓ.సి.17/23/2021-N. ది.28-04-2021 ప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అద్దె భవనములందు గల సచివాలయములను ప్రభుత్వ స్థలంలో కొత్త సచివాలయ భవనాలను నిర్మించవలసినది గా ఆదేశించినారు.

అందుపై ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము మరియు ఉన్నతాధికారుల సూచనల మేరకు 42 మరియు 43 డివిజన్ల లోని అద్దె భవనంలో నిర్వహించుచున్న సచివాలయం నెం.126, 127 సచివాలయాలను నిర్మించుటకు గాను హెచ్.బి. కాలనీ, పోలీసు స్టేషన్ ఎదురు ఖాళీ స్థలములో బిల్డింగ్ నిర్మించుటకు గాను 2020-21 నాటి నిర్దేశిత ప్రామాణిక ధరల సూచిక ప్రకారము రూ.37,00,000.00 గా అంచనా వేయుట జరిగినది.

కావున నగరపాలక సంస్థ నందు 42 మరియు 43 డివిజన్ల లోని అద్దె భవనంలో నిర్వహించుచున్న సచివాలయం నెం.126, 127 సచివాలయాలను నిర్మించుటకు గాను హెచ్.బి. కాలనీ, పోలీసు స్టేషన్ ఎదురు ఖాళీ స్థలములో బిల్డింగ్ నిర్మించుటకు అందు నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.రూ.37,00,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు అంచనా విలువ 2021-22 జనరల్ బడ్జెట్ నందు చేపట్టుటకు స్టాండింగ్ కమిటి వారిని ఆమోదము కొరకు ముందుంచడమైనది.
(ఆర్.సి. ఇ6- 107190/2021)

17/17- విజయవాడ నగరపాలకసంస్థ లోని 21A వార్డు నందలి అసెస్మెంట్ నెం.180915(Old), CDMA No.1073087362 శ్రీ టి.బాలకృష్ణారావు పేరున గల ఆస్థికి ది.01-04-2011 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.7079/-ల నుండి రూ.9777/-లకు (యూజర్ ఛార్జీలతో కలిపి) ఆస్థి పన్ను పెంచుట జరిగినది. సదరు పెంపుదలపై ఆస్థి యజమాని కోర్టు నందు CMA No.202/2011 కేసును వేయగా గౌరవ కోర్టు వారు ది.10-09-2014వ తేదీన సదరు కేసును అనుమతిస్తూ నగరపాలక సంస్థ వారిచే జారీ చేయబడిన 29-09-2011న గల

ఎండార్సుమెంట్ కొట్టి వేసినారు మరియు ఆస్థి పన్ను రివైజ్ చేయువరకు పాత పన్ను చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు.

CMA NO.202/2011 లోని గౌరవ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి ఆస్తిపన్నును ది.01-04-2011 నుండి 30-09-2014 పాత పన్ను అనగా అర్ధ సంవత్సరమునకు రూ.7079/-లు నిర్ణయిస్తూ తదుపరి అర్ధ సంవత్సరము 01-10-2014 నుండి రూ.10,266/-లు నకు ఆస్తిపన్ను పెంపుదల చేయడమైనది.

ది.01-10-2014 నుండి ఆస్తిపన్నును అర్ధ సంవత్సరమునకు రూ.10,266/-లు నాకు పెంపుదల చేస్నందున శ్రీ టి.బాలక్రిష్ణ గారు కోర్టు నందు మరియొక CMA NO.06/2016 కేసును వేయగా గౌరవ కోర్టు వారు ది.20-07-2018వ తేదిన సదరు కేసును అనుమతిస్తూ నగరపాలక సంస్థ వారిచే జారీ చేయబడిన ది.27-11-2015 న గల ఎండార్సుమెంటు కొట్టి వేసినారు మరియు ది.27-11-2011న గల పన్నును చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు. కావున గౌరవ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి ఆస్తిపన్నును ఈ క్రింది పట్టికలో పేర్కొనిన విధముగా సరి చేయుటకు ప్రతిపాదించడమైనది.

| వ.సెం. | అర్ధ సంవత్సరము | అర్ధ సంవత్సరమునకు పాత పన్ను | అర్ధ సంవత్సరమునకు పెంచిన పన్ను | CMA 202/2011 లోని కోర్టు ఉత్తర్వుల ప్రకారం చెల్లించ వలసిన పన్ను |
|---|---|---|---|---|
| 1 | 01-04-2011 to 30-09-2014 | 7079 | 9777 | 7079 |

| వ.సెం. | అర్ధ సంవత్సరము | అర్ధ సంవత్సరమునకు పాత పన్ను | అర్ధ సంవత్సరమునకు పెంచిన పన్ను | CMA .6/2016 లోని కోర్టు ఉత్తర్వుల ప్రకారం చెల్లించ వలసిన పన్ను |
|---|---|---|---|---|
| 1 | 01-10-2014 to 31-03-2022 | 9777 | 10266 | 7079 |

కావున CMA No.6/2016 లోని కోర్టు ఉత్తర్వుల ననుసరించి ది.01-04-2011 నుండి ఆస్తిపన్నును అర్ధ సంవత్సరమునకు రూ.7079/-లుగా (User ఛార్జీలతో కలిపి) సరి చేయుటకు మరియు ఏప్రిల్ 2021 మాసము నాటికి అధిక డిమాండ్ వలన ఉత్పత్తి అయిన వడ్డీ రూ.10,455/-లు మాఫీ చేయుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.A6-145079/2015)

18/18- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వాతావరణములోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు మరియు వాతారణములోని ఉష్ణోగ్రతలను నియంత్రించుటకు మొక్కలు నాటి పచ్చదనమును అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత వున్నది. రాష్ట్ర ప్రభుత్వము వారు ఈ కార్యక్రమమునకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చుచూ పచ్చదనమును పెంపొందించుటకు

ప్రణాళికలు రూపొందించుకొనవలసినదిగా సూచనలు చేయుచున్నారు. కావున సదరు పనులు అత్యవసరముగా చేపట్టవలసి యున్నది.

తదనుసారముగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కాలువ గట్లు, ఖాళీ స్థలముల నందు మొక్కలు నాటి వాటి పరిరక్షణ కొరకు గాను తయారు చేయబడిన అంచనా విలువ రూ.30.00 లక్షలను నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను ప్రతిపాదనలు స్థాయి సంఘము వారి ముందు వుంచుచు, త్వరితగతిని పనులు చేపట్టుటకు వీలుగా స్థాయి సంఘము వారి అనుమతికి లోబడి ముందుగా మంజూరు చేయుటలో గౌరవ మేయరు గారు తీసుకున్న చర్యలు దృవీకరించవలసినదిగా స్థాయి సంఘము వారిని కోరడమైనది.

(Rc.E3-PD-III(Parks)-104345/2021)

19/19- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పటమట సాయిబాబా టెంపుల్ రోడ్ నందు గల VMC షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.1,2,3,5,6,7,8,11,12 మరియు 14 షాపులను లీజుకు కేటాయించుటకు ది.20-01-2021న సాక్షి దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి ది.09-02-2021న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా షాపు నెం.2,5 మరియు 8లకు మాత్రమే టెండర్లు దాఖలు అయినవి. షాపుల వారీగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ సెం. | షాప్ సెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 2 (SC) | బండ్ల మహాలక్ష్మి | 3,66,768/- | **3,77,333/-** | 0 | 92,000/- | 325/- | హెచ్చు మొత్తము ఆఫర్ చేసినారు. |
| | | కర్ర రత్నాకర్ | 3,66,768/- | 3,66,768/- | 0 | 92,000/- | 325/- | |
| 2 | 8 (ST) | జగన్నాధం ప్రసాద్ | 3,66,768/- | **3,66,768/-** | 0 | 92,000/- | 325/- | సింగిల్ టెండరు |
| 3 | 5 (జనరల్) | దూది నాగబాబు | 3,66,768/- | **3,70,000/-** | 0 | 92,000/- | 10,188/- | సింగిల్ టెండరు |

టెండరుదారులు ఎవరునూ బహిరంగ వేలము నందు పాల్గొనుటకు నిరాకరించి యున్నారు. సీల్డ్ టెండర్లు పరిశీలించగా షాపు నెం.2 (SC)నకు శ్రీమతి బండ్ల మహాలక్ష్మి గారు మరియు శ్రీ కర్ర రత్నాకర్ గారు టెండర్లు దాఖలు చేయగా వారిలో శ్రీమతి బండ్ల మహాలక్ష్మి గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మొత్తము రూ.3,66,768/-లు వుండగా వారు గుడ్ విల్ గా రూ.3,77,333/-లు కోట్ చేసినారు.

ST కేటగిరి క్రింద గల షాపు నెం.8 (ST)నకు శ్రీ జగన్నాదం ప్రసాద్ గారు, సీల్డ్ టెండరు నందు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ.3,66,768/-లకు సమానముగా అనగా రూ.3,66,768/-లు కోట్ చేసినారు. మరియు జనరల్ కేటగిరి నందు షాపు నెం.5నకు శ్రీ దూది నాగబాబు గారు సీల్డ్ టెండరు నందు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ.3,66,768/-లు వుండగా వారు గుడ్ విల్ గా రూ.3,70,000/-లు ఆఫర్ చేసినారు.

కావున, షాపు నెం.2(SC)నకు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన శ్రీమతి బండ్ల మహాలక్ష్మి గారి టెండరును ఆమోదించుటకుగాను మరియు షాపు నెం.8 (ST) మరియు షాపు నెం.5 (జనరల్) లకు సింగిల్ టెండరుదారుల యొక్క టెండర్లను ఆమోదించు విషయములో నిర్ణయము తీసుకొనుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N5-110031/2020 – E.No.847528)

20/20- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.83 M.A., తేది.15-03-97 ప్రకారము ఆస్తిపన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.83 M.A., తేది.15-03-97 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి ఒక సొంత భవనమునకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి ఆస్తిపన్నును చెల్లించుట నుండి మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించవచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను;

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములను సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

| S.No. | Ward No. | Asst. No. | Name of Assessee | Tax Rs. |
|---|---|---|---|---|
| 1 | 52 | 1073231991 | సి.హెచ్.వెంకట సురేష్ బాబు | 605 |
| 2 | 55 | 1073058120 | కె.వి.రవి కుమార్ | 422 |
| 3 | 55 | 1073170476 | ఆర్.వి.ఎల్.వీరస్వామి | 647 |
| 4 | 52 | 1073242293 | టి.ప్రసాదరావు | 1016 |
| 5 | 52 | 1073240199 | జి.వి.పార్వతీస్వర శాస్త్రి | 416 |
| 6 | 52A | 1073239877 | జి.వి.స్వరాజ్యలక్ష్మి , భర్త. జి.ఎన్.వి ప్రసాద్ | 910 |
| 7 | 55 | 1073214856 | N.V.D.నాగేంద్రం | 512 |
| 8 | 55 | 1073245516 | SD.ముజఫర్ అలీ | 319 |
| 9 | 51 | 1073064849 | ఎ.మునిరావు | 156 |
| 10 | 55 | 1073071790 | ఎ.రంగనాథ్ | 297 |
| 11 | 52 | 1073169630 | D.సాయి ప్రభాకరరావు | 1083 |
| 12 | 52 | 1073175317 | జి.రామ రంగారావు | 138 |
| 13 | 55 | 1073234889 | డి.సీతారామరాజు | 898 |
| 14 | 51 | 1073063733 | పి.హయవదనరావు | 534 |
| 15 | 47 | 1073167665 | యన్.యల్.యన్.ప్రభాకర్ | 637 |
| 16 | 45 | 1073084050 | జి.రాంబాబు | 235 |
| 17 | 53 | 1073173606 | షేక్ షంషుద్దీన్, తండ్రి మహబూబ్ షరీఫ్ | 347 |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్తిపన్ను నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయీ సంఘం వారిని కోరడమైనది.
(Rc.AC2/A5-121036/2019)

21/21- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 1175034/2020/Q2, తేదీ 30-11-2020 నందు మిలియన్ ప్లస్ సిటీ అయిన విజయవాడ నగరపాలక సంస్థకు, 2020-21నందు వాతావరణములోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు 15వ ఆర్థిక సంఘము నిధులు మొదటి విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికిరూ.31.00 కోట్లు మంజూరు చేయుచు సదరు నిధులతో పనులు చేపట్ట వలసినదిగా తెలియజేసినారు. అందుపై పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు (A.D.P.) పరిపాలన మంజూరు నిమిత్తము ప్రభుత్వము వారికి సమర్పించవలసి యున్నది.

తదనుసారముగావాతావరణములోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు నగర పాలక సంస్థకు సంబందించిన పార్కులు మరియు ఖాళీ స్థలముల నందు గ్రీనరీ అభివృద్ధి, మొక్కల పెంపకము కొరకు మరియు రోడ్డుకు ఇరువైపుల గల మార్జిన్లకు పేవర్ బ్లాక్స్ ఏర్పాటు చేయుట మరియు ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయుట మొదలగు పనులకు ఈ దిగువ తెలిపిన ప్రతిపాదనలు కౌన్సిల్ వారి తీర్మానము నెం.MC/2021-2022/266, Dt.17-04-2021మరియు టెక్నికల్ కమిటీ వారి ఆమోదముతో(A.D.P.) పరిపాలన మంజూరు నిమిత్తము ప్రభుత్వము వారికి పంపడమైనది.

| *Sl.No.* | *Name of the Sector* | *Name of the Work* | *Amount Proposed* | *Amount Sanctioned* | *Remarks* |
|---|---|---|---|---|---|
| 1 | Air Quality improvement | Providing end-to-end paving to various important roads in VMC area (RD 1.7) | 9,00,00,000 | 0.00 | Not approved, due to non submission of detailed nomenclature |
| 2 | Air Quality improvement | Creation of green buffers along the traffic corridors and their maintenance in VMC area (RD 2.2) | 10,00,00,000 | 0.00 | Not approved, due to non submission of detailed nomenclature |

అందుపై, ప్రభుత్వము వారి ఉత్తర్వులు No.4561427/2021-Q2-2, Dt.21-05-2021 నందు పైన తెలిపిన పట్టికలో నిర్ధిష్టమైన పని వివరములు పొందుపరచనందున సదరు ప్రతిపాదనలు ఆమోదించ లేదని, ఈ ప్రతిపాదనలకు నిర్ధిష్టమైన పని వివరములు పొందు పరచుచు తిరిగి ప్రతిపాదనలు ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపించవలసినదిగా తెలియజేసినారు. కావున ఈ దిగువ తెలిపిన విధముగా నిర్ధిష్టమైన ప్రతిపాదనలు పనియొక్క పేరు మరియు వాటి అంచనా విలువతో సమర్పించడమైనది.

| *Sl. No.* | *Name of the Sector* | *Name of the Work* | *Estimate Amount Rs.* |
|---|---|---|---|
| 1 | Air Quality improvement (RD 1.7) | Providing End to End Shoulders with Paver blocks, Foot paths to Kanaka Durga Nagar Main road from Mahanadu Road to Bayana Bapuji Road in 3rd Division. (Both Sides) in Circle-3 area. | 2,00,00,000/- |
| 2 | Air Quality improvement (RD 1.7) | Providing Foot Paths on Both Sides to Patel road (Yanamalakuduru road) from M.G Road Bandar Canal in New 12th Division in Circle-3 area. | 1,00,00,000/- |
| 3 | Air Quality improvement (RD 1.7) | Providing Dust free Shoulders with Pavers for Air quality improvement on the Road from DabaKotlu -Excel plant Road Jn to Vambay Colony –Disney Land Road in. | 3,00,00,000/- |
| 4 | Air Quality improvement (RD 1.7) | Providing dust free road end to end paving with footpaths and pavers to KT road from CVR flyover to Chittinagar Jn. in 46th& 47th Division in Circle-1 area. | 3,00,00,000/- |
| | | **Total** | **9,00,00,000** |
| 1 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing & greenery on canal bunds to reduce Air pollition on Eluru Canal from Eluru locks to MeesalaRajarao bridge BRTS road (0.70Km) | 1,25,00,000/- |
| 2 | Air Quality improvement (RD 2.2) | Development of Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site in Rose Garden Park at Bhavani Puram area | 72,00,000/- |
| 3 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site in Kabela | 72,00,000/- |
| 4 | Air Quality improvement (RD 2.2) | Development of Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site in Pagoda Park at Bhavani Puram area | 66,00,000/- |

| | | | |
|---|---|---|---|
| 5 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site at Plot No.236 (Opp. HT Lines) & 411 in EWS-UDA colony near Rajiv Nagar protection bund.( Approx 1.25 Acres) | 80,00,000/- |
| 6 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in Rajiv Nagar, VMC drainage pumping station open site (Approx. 0.50 Acres) | 25,00,000/- |
| 7 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing and Block plantation for Air Quality Improvement in VMC vacant site at Sundaraiah Nagar tower line road from Rajiv Nagar main road to Flood bank(Approx.1.60 Acres) | 80,00,000/- |
| 8 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site at UDA colony near Sai Baba temple.(Approx 0.95 Acres) | 75,00,000/- |
| 9 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site W/s of Plot No.290, 291, 292 in EWS-UDA colony 6th road in Rajiv Nagar area.(Approx 1.25 Acres) | 75,00,000/- |
| 10 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing & greenery at Gangiredduladibba, Gunadala hill area for Air quality improvement. | 1,44,00,000/- |
| 11 | Air Quality improvement (RD 2.2) | Development of protection fencing, Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site from Geeta Nagar to Bhupesh Gupta Nagar along Krishna River bank in 16th Division (Approx 1.20 Acres) | 94,00,000/- |
| 12 | Air Quality improvement (RD 2.2) | Development of Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site in Kanaka Durga Nagar Layout open space in Currency Nagar | 48,00,000/- |
| 13 | Air Quality improvement (RD 2.2) | Development of Greenery & Block plantation for Air Quality Improvement in VMC vacant site near Akkineni Purnachandra Rao Park in Maruthi Co-operative colony | 44,00,000/- |
| | | **Total** | **10,00,00,000** |

కావున పైన తెలిపిన విధముగా పనులకు స్థాయి సంఘం వారి అనుమతికి లోబడి, ముందుగా పైన తెలుపబడిన పనులకు ADP పరిపాలన మంజూరు కొరకు ముందస్తు అనుమతితో ప్రభుత్వము వారికి పంపు నిమిత్తము ఆమోదము కోరడమైనది.

(Rc.CE-101682/2021)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

## ది.28-06-2021 సోమవారం సాయంత్రం గం.03-00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

***

22/22 - విజయవాడ నగరపాలక సంస్థ నందు పరిధిలో గల 64 డివిజన్లలో ఉత్పన్నమగు చెత్త, చెట్టుకొమ్మలు మరియు డ్రైన్ లో తీసిన మట్టి పోగులు వంటి వాటిని డివిజన్ల నుండి సేకరించి ట్రాన్స్ఫర్ స్టేషన్లకు తరలించుటకు గాను 8 సెంబర్లు ట్రాక్టర్లను మూడు నెలల కాలానికి టెండర్ ప్రక్రియ ద్వారా అద్దె ప్రాతిపదికన తీసుకొనుట జరిగినది. వాటి కాల పరిమితి ది.22-07-2021 తేదీ నాటికి ముగియనున్నది.

64 డివిజన్ల నుండి వ్యర్ధాల రవాణాకు వాహనాల కొరత లేకుండా ఉండుటకు ఈ 8 సెంబర్లు ట్రాక్టర్లను మరియొక 6 నెలలు పొడిగించుటకు గాను కార్యనిర్వాహక అధికారులు ఆదేశించడం జరిగినది. ఇందు మూలముగా కార్యనిర్వాహక అధికారుల ఆదేశాల మేరకు అద్దె ప్రాతిపదికన 8సెంబర్లుట్రాక్టర్లను 6 నెలల కాలానికి వినియోగించుటకు అంచనా ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనామొత్తము |
|---|---|---|
| 1 | 2 యూనిట్ల కెపాసిటీ గల ట్రక్కు పరిమాణంతో నగర పరిధిలో గల శిధిలాలను, చెత్తను సంబంధిత వార్డుల నుండి VMC ప్రస్తుత బదిలీ స్టేషన్లకు (అజిత్ సింగ్ నగర్) రవాణా చేయడానికి ఇంధనం, డ్రైవర్ ఛార్జీలు మరియు రోజుకు 9 పని గంటలు మొదలైనవి, పూర్తి మరియు శాఖ అధికారులు నిర్దేశించినట్లు<br>(8సెంబర్లుట్రాక్టర్లను X 180 రోజులు x రూ. 2,190/- ఒక రోజునకు ఒక ట్రాక్టర్ కు) | 31,53,600.00 |
| | **మొత్తము** | **31,53,600.00** |
| | **Or say** | **31,54,000.00** |

కావున పారిశుధ్యం సమర్ధవంతమైన నిర్వహణ యొక్క ఆవశ్యకత దృష్ట్యా 8 సెంబర్లు ట్రాక్టర్లను మరియొక 6 నెలలు పాటు అద్దె ప్రాతిపదికన వినియోగించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొనినఅంచనా వ్యయం రూ.31,54,000/- మంజూరు చేయుటకు మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు గాను ఆమోదము కోరడమైనది.

(Rc.F1-108172(3)/2021)

23/23- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న రామలింగేశ్వరనగర్ 15 డివిజన్ నందు ఉన్న శివ శంకర్ రోడ్డును ఎగ్జిక్యూటివ్ అధికారి వారు 01/06/2021 న పరిశీలించి, రోడ్డుకు ఇరువైపులా పేవర్ బ్లాక్ తో సిసి రోడ్డును వేయాలని ఆదేశించినారు. గతం లో ఈ రోడ్డులో కొత్తగా డ్రైనేజీ లైన్ వేయడం వల్ల ప్రస్తుతం ఉన్న బి.టి రోడ్డు బాగా దెబ్బతింది మరియు రోడ్డు ఉపరితలం ఎగుడుదిగుడుగా మారింది. ఈ ఎగుడుదిగుడల వలా ఆ ప్రాంతంలో గుంతలు ఏర్పడి ఆ ప్రాంతంలో వర్షం పడినపుడు అటుగా వెళ్ళే పాదచారులపై వర్షపు నీరు చిమ్ముతుంది మరియు గుంతలు కారణముగా తరచు వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున డిప్యూటీ మేయర్ మరియు

కాలనీ వాసులు కోరికమేరకు వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని వారు అభ్యర్థిస్తున్నారు. ఇందు నిమిత్తం ప్రతిపాదనలను తయారుచేయమని అధికారులను ఆదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటీవ్ అధికారి వారు ఆదేశములను అనుసరించి శివ శంకర్ రోడ్డుకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Division | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 15 | Providing CC Road and Side Margins Laying of Pavers to Siva sankar road in Ramalingeswra Nagar, in Division No.15. | 30.10 |
| | | **Total** | **30.10** |

పైన తెలుపబడిన అంచనాలను కోరుచూ వ్రాసిన ప్రియంబులును స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE3/107896/2021)

24/24- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న రామలింగేశ్వరనగర్ 15 డివిజన్ నందు ఉన్న కృష్ణవేణి రోడ్డును ఎగ్జిక్యూటీవ్ అధికారివారు 01/06/2021 న పరిశీలించి, రోడ్డుకు ఇరువైపులా పేవర్ బ్లాక్ తో సిసి రోడ్డును వేయాలని ఆదేశించినారు. గతం లో ఈ రోడ్డులో కొత్తగా డ్రైనేజీ లైన్ వేయడం వల్ల ప్రస్తుతం ఉన్న బి.టి రోడ్డు బాగా దెబ్బతింది మరియు రోడ్డు ఉపరితలం ఎగుడుదిగుడుగా మారింది. ఈ ఎగుడుదిగుడల వలా ఆ ప్రాంతంలో గుంతలు ఏర్పడి ఆ ప్రాంతంలో వర్షం పడినపుడు అటుగా వెళ్ళే పాదచారులపై వర్షపు నీరు చిమ్ముతుంది మరియు గుంతలు కారణముగా తరచు వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున డిప్యూటీ మేయర్ మరియు కాలనీ వాసులు కోరికమేరకు వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని వారు అభ్యర్థిస్తున్నారు. ఇందు నిమిత్తం ప్రతిపాదనలను తయారుచేయమని అధికారులను ఆదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటీవ్ అధికారివారు ఆదేశములను అనుసరించి కృష్ణవేణి రోడ్డుకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Division | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 15 | Providing CC Road and Side Margins Laying of Pavers to Krishnaveni road in Ramalingeswra Nagar, in Division No.15. | 24.16 |
| | | **Total** | **24.16** |

పైన తెలుపబడిన అంచనాలను కోరుచూ వ్రాసిన ప్రియంబులును స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE3/107897/2021)

25/25- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న రామలింగేశ్వరనగర్ 15 డివిజన్ నందు ఉన్న నీలవేణి రోడ్డును ఎగ్జిక్యూటివ్ అధికారివారు 01/06/2021 న పరిశీలించి, రోడ్డుకు ఇరువైపులా పేవర్ బ్లాక్ తో సిసి రోడ్డును వేయాలని ఆదేశించినారు. గతం లో ఈ రోడ్డులో కొత్తగా డ్రైనేజీ లైన్ వేయడం వల్ల ప్రస్తుతం ఉన్న బి.టి రోడ్డు బాగా దెబ్బతింది మరియు రోడ్డు ఉపరితలం ఎగుడుదిగుడుగా మారింది. ఈ ఎగుడుదిగుదల వలా ఆ ప్రాంతంలో గుంతలు ఏర్పడి ఆ ప్రాంతంలో వర్షం పడినపుడు అటుగా వెళ్ళే పాదచారులపై వర్షపు నీరు చిమ్ముతుంది మరియు గుంతలు కారణముగా తరచు వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున డిప్యూటీ మేయర్ మరియు కాలనీ వాసులు కోరికమేరకు వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని వారు అభ్యర్ధిస్తున్నారు. ఇందు నిమిత్తం ప్రతిపాదనలను తయారుచేయమని అధికారులను అదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటీవ్ అధికారివారు ఆదేశములను అనుసరించి నీలవేణి రోడ్డుకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Division | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 15 | Providing CC Road and Side Margins Laying of Pavers to Nelaveni road in Ramalingeswara Nagar, in Division No.15. | 33.24 |
| | | **Total** | **33.24** |

పైన తెలుపబడిన అంచనాలను కోరుచూ వ్రాసిన ప్రియంబులును స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE3/107899/2021)

26/26- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అన్సారీ పార్కు పార్కింగు ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను ది.30-04-2021న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును సాక్షి దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నోటిసు ప్రకారము ది.21-05-2021వ తేది సాయంత్రము 4.00 గం.లకు ఎస్టేట్ ఆఫీసరు గారి ఆధ్వర్యములో బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది. సదరు టెండరు నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

**అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము:**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీల్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** |
| 1 | పి.మణిదీప్ | 6,29,370/- | **7,00,000/-** | 7,00,000/- | 1,58,000/- |
| 2 | ఐ.యన్.యన్.నాగరాజు | 6,29,370/- | -- | 6,79,000 | 1,60,000/- |

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము హెచ్చు పాటదారు అయిన శ్రీ పి.మణిదీప్ గారు రూ.7,00,000/-లు కోట్ (Quote) చేసినందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము, నగరపాలక సంస్థ నిర్ణయించిన కనీస గుడ్ విల్ మొత్తములో 25% అనగా రూ.1,58,000/-లను డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు. బ్యాలెన్సు లీజు మొత్తము మరియు అమలులో ఉన్న పన్నులతో కలిపి చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-107155/2021 – E.No.884599)

27/27- ఆగష్టు నెల 2019 సంవత్సరములో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) వారిచే ప్రచురించబడిన నిబంధనల మేరకు సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ల ద్వారా విడుదల చేయు వ్యర్థ జలాల యొక్క బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్(BOD) పరిమితి 10 యంజి/లీటర్ లేదా అంతకంటే తక్కువ గానూ, అటులనే కెమికల్ ఆక్సిజన్ డిమాండ్(COD) పరిమితి 50 యంజి/లీటర్ లేదా అంతకంటే తక్కువగా ఉండవలసియున్నది. ఇట్టి పరిస్థితులలో ఈ క్రింది తెలిపిన సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్లను పునర్వ్యవస్థీకరించి మురుగు నీటిని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి నిబంధనల మేరకు శుద్ధి చేసి విడుదల చేయవలసియున్నది.

| క్రమ సంఖ్య | సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ గల ప్రదేశం | సామర్థ్యము (యం.ఎల్.డి) | టెక్నాలజీ | ప్రారంభించబడిన సంవత్సరము | రిమార్క్స్ |
|---|---|---|---|---|---|
| 1 | జక్కంపూడి | 20 | యు.ఏ.ఎస్.బి.ఆర్ | 2017 | వినియోగములో నున్నది |
| 2 | | 20 | యు.ఏ.ఎస్.బి.ఆర్ | - | నిర్మాణము పూర్తి కావలసి వున్నది |
| 3 | రామలింగేశ్వర్ నగర్ | 20 | యు.ఏ.ఎస్.బి.ఆర్ | 2012 | వినియోగములో నున్నది |
| 4 | | 10 | ఎక్స్టెండెడ్ ఏరాషన్ | 2005 | వినియోగములో నున్నది |
| 5 | ఆటోనగర్ | 10 | ఎక్స్టెండెడ్ ఏరాషన్ | 2004 | వినియోగములో నున్నది |
| 6 | | 10 | యం.బి.బి.ఆర్ | 2019 | వినియోగములో నున్నది |
| 7 | అజిత్ సింగ్ నగర్ | 40 | యు.ఏ.ఎస్.బి.ఆర్ | 2011 | వినియోగములో నున్నది |
| 8 | | 20 | యు.ఏ.ఎస్.బి.ఆర్ | 2017 | వినియోగములో నున్నది |

తదుపరి యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(UNIDO) నందలి గ్లోబల్ ఎన్విరాన్‌మెంటల్ ఫెసిలిటీ(GEF) సంస్థ వారు సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలట్(SCIAP) అను కార్యక్రమముతో నగరములలో కర్బన ఉద్గారముల తగ్గించుటకు(Emission of Green House Gases) అభివృద్ధి చెందుచున్న దేశాలలోని 28 నగరాలను ఎంపిక చేసుకొనుట జరిగినది. మన దేశములో ఈ ప్రాజెక్ట్ ను చేపట్టుటకు భారత ప్రభుత్వ హౌసింగ్ & అర్బన్ ఎఫైర్స్ (MoHUA) సహకారముతో స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద 5 నగరములు అనగా మైసూరు, జైపూర్, భోపాల్, విజయవాడ మరియు గుంటూరులను ఎంపిక చేయుటమైనది. UNIDO SCIAP INDIA ప్రోగ్రామ్ క్రింద ఈ 5 పైలట్ నగరములలో చేపట్టబోవు ఈ కార్బన్ ఉద్గారముల ఉత్పత్తి తగ్గింపు కార్యక్రమము నందు 4 ముఖ్య ప్రణాళికలు కలవు.

I. స్థిరమైన నగర ప్రణాళిక మరియు అభివృద్ధి.
II. పెట్టుబడులు మరియు సాంకేతికత ప్రదర్శన (కార్బన్ ఫుట్ ప్రింట్ తగ్గింపు లక్ష్యంగా)
III. నీరు మరియు శానిటేషన్ విభాగములలో మునిసిపల్ అధికారులు మరియు ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులలో సామర్థ్యము పెంపొందించుట.

IV. స్థానిక సంస్థల ఫైనాన్షియల్ క్రెడిట్ బలోపేతము కొరకు సహకారమునందించుట.

పై తెలిపిన రెండవ ప్రణాళిక కీలకమైనది. కావున ఈ ప్రణాళిక క్రింద తక్కువ కార్బన్ ఉద్గారములు ఉండునట్లు నగర మౌళిక వసతులను ప్రోత్సహించుట తద్వారా గ్రీన్ హౌస్ గ్యాస్ లను తగ్గించుటకు అవకాశము కలదు.

ఈ ప్రాజెక్ట్ నిమిత్తము UNIDO టీమ్ ది.05-11-2019 న విజయవాడ నగరమును సందర్శించి నగరపాలక సంస్థ అధికారులతో చర్చలు జరపడమైనది. UNIDO టీమ్ వారి నగర పర్యటనలో వారు UASBR టెక్నాలజీతో పనిచేయుచున్న 4 STP ల ద్వారా మీథేన్ వాయువు వాతావరణములోనికి విడుదల చేయుట జరుగుచున్నదని గమనించడమైనది. ఈ నాలుగు STP ల నందు బయో గ్యాస్ ఎనర్జీ ప్లాంట్లను పునఃరుద్ధరణ చేసి ప్లాంట్ల నిర్వహణకు అవసరమగు విద్యుత్ ఉత్పత్తి చేయుటకు గాను, తద్వారా మీథేన్ గ్యాస్ ను నియంత్రించుటకు అవకాశము కలదని సూచనలు ఇవ్వడమైనది.

UNIDO వారి సూచనల మేరకు మరియు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి తాజా నిబంధనలను అమలు పరచు నిమిత్తము విజయవాడ నగరములోని సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను పునర్వ్యవస్థీకరించుటకు విజయవాడ నగరపాలక సంస్థ, M/s. NCPE ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదారబాద్ వారితో ది.09-01-2020 న పైన ఉదహరించిన ప్రాజెక్టుకు ఒక డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయుటకు అగ్రిమెంట్ చేసుకొనుట జరిగినది. దీని నిమిత్తం M/s. NCPE ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదారబాద్ వారికీ కన్సల్టెన్సీ చార్జిలు క్రింద రూ.1.41 కోట్లుకు అగ్రిమెంట్ చేసుకొనుట జరిగినది.

తదుపరి UNIDO వారు పై తెలిపిన ప్రాజెక్ట్ కు రూ.1.42 మిలియన్ యు.ఎస్ డాలర్లు (సుమారు రూ.10 కోట్లు) గ్రాంట్ గా విడుదల చేయుటకు అంగీకరించడమైనది. ఇందు నిమిత్తం ది.04-11-2020 వ తేదిన నగరపాలక సంస్థతో UNIDO వారు ఒక అగ్రిమెంట్ ను కుదుర్చుకొనుట జరిగినది. ఈ రూ.1.42 మిలియన్ యు.ఎస్ డాలర్లను UNIDO వారు రెండు దఫాలుగా నగరపాలక సంస్థకు విడుదల చేయుట జరుగును.

a) మొదటి విడత గ్రాంట్ క్రింద రూ.1,67,231.99 యు.ఎస్ డాలర్లను STPలు మరియు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ ల నందు బయో గ్యాస్ వినియోగించుకొనుటకు మరియు ఎనర్జీ ఎఫీషియెన్సీ పనుల ఏర్పాటుకు సంపూర్ణమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ ను తయారుచేసి ఈ పనులకు ఒక కాంట్రాక్టు ఏజెన్సీ తో కాంట్రాక్ట్ కుదుర్చుకున్న తరువాత విడుదల చేయబడును.

b) రెండవ విడత గ్రాంట్ క్రింద రూ.1,25,768.99 యు.ఎస్ డాలర్లను చేపట్టిన ప్రాజెక్ట్ పనులు పూర్తి వినియోగములోనికి వచ్చిన పిదప విడుదల చేయబడును.

ఈ క్రమములో M/s. NCPE ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదారబాద్ వారు నగరములోని 8 STP ల పునర్వ్యవస్థీకరించుటకు మరియు బయో గ్యాస్ ఎనర్జీ ప్లాంట్లను పునఃవ్యవస్తీకరణకు గాను వారు తయారు చేసిన DPR ల పై నగరపాలక సంస్థ అధికారులతో అనేక దఫాలు మీటింగ్ లు ప్రెజెంటేషన్ లు జరిపిన పిదప ది.09-02-2021 న ఒక DPR ను ఈ క్రింద తెలిపిన ప్రాజెక్ట్ విలువతో సమర్పించడమైనది.

| క్రమ సంఖ్య | ఎస్టీపీ పేరు | అంచనా మూలధన వ్యయం (రూ. లక్షల్లో ) | |
|---|---|---|---|
| | | ఎస్టీపీల అప్‌గ్రేడేషన్ | కొత్త ఎస్టీపీ నిర్మాణము చేసినచో (MLD కి. 1.80 Cr.) |
| 1 | అజిత్ సింగ్ నగర్ 40 యం.ఎల్.డి | 2042.01 | 7200.00 |
| 2 | అజిత్ సింగ్ నగర్ 20 యం.ఎల్.డి | 1621.9 | 3600.00 |
| 3 | జక్కంపూడి 20 యం.ఎల్.డి | 1677.13 | 3600.00 |
| 4 | జక్కంపూడి 20 యం.ఎల్.డి | 1571.36 | 3600.00 |
| 5 | రామలింగేశ్వర్ నగర్ 10 యం.ఎల్.డి | 1651.8 | 3600.00 |
| 6 | రామలింగేశ్వర్ నగర్ 10 యం.ఎల్.డి | 1476.45 | 1800.00 |
| 7 | ఆటోనగర్ 10 యం.ఎల్.డి | 1015.83 | 1015.83 |
| 8 | ఆటోనగర్ 10 యం.ఎల్.డి | - | 1800.00 |
| **మొత్తము** | | **11056.48** | **26215.83** |

పైన తెలిపిన ప్రాజెక్ట్ విలువ చాల ఎక్కువగా ఉన్నందున, UNIDO వారి సహకారముతో SCIAP వారి టైం లైన్ ప్రకారము జూన్ – 2022 లోపు UNIDO వారి గ్రాంటును వినియోగించుకొను విధముగా ఫాస్ట్ ట్రాక్ బేసిస్ లో రివైజ్డ్ డి.పి.ఆర్ ను సమర్పించవలసినదిగా M/s. NCPE ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారిని కోరగా వారు ది.11-06-2021 న UNIDO వారు ప్రతిపాదించిన ప్రాజెక్ట్ కాంపోనెంట్లతో రివైజ్డ్ డి.పి.ఆర్ ను సమర్పించడమైనది. ఈ రివైజ్డ్ డి.పి.ఆర్ ప్రకారం ప్రాజెక్ట్ విలువ ఈ క్రింది విధముగా నున్నది.

**విజయవాడలో ఎస్టీపీలను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదించిన భాగాల వివరాలు**

**(రూ. లక్షలలో)**

| క్రమ సంఖ్య | నిధులు | భాగాలు | ఎస్టీపీ స్థానాలు | | | |
|---|---|---|---|---|---|---|
| | | | అజిత్ సింగ్ నగర్ | | జక్కంపూడి | రామలింగేశ్వర్ నగర్ |
| | | | 20 యం.ఎల్.డి | 40 యం.ఎల్.డి | 20 యం.ఎల్.డి | 20 యం.ఎల్.డి |
| **సారాంశం** | | | | | | |
| **A.** | **UNIDO** | **బయో గ్యాస్ జనరేషన్ కొరకు పరికరములు (అన్ని UASBR ప్లాంట్ల నందు)** | **157.40** | | | |
| **B.** | | **మరమ్మతులు (అన్ని UASBR ప్లాంట్లు)** | **54.27** | | | |
| **C.** | | **ఎస్టీపీ యొక్క అప్‌గ్రేడేషన్ (ఏదైనా ఒకటి)** | **630.03** | **913.02** | **619.08** | **596.65** |
| **D.** | | **డిపిఆర్ తయారీకి కన్సల్టెన్సీ ఫీజు *** | | | | **140.79** |
| **UNIDO భాగము - మొత్తము (A+B+C+D)** | | | **841.70** | **1124.69** | **830.75** | **949.11** |
| **E.** | **వి.యం.సి** | **బ్యాలెన్స్ అంశాలు** | **246.60** | **598.10** | **246.60** | **324.22** |
| **మొత్తము (E)** | | | **246.60** | **598.10** | **246.60** | **324.22** |
| **మొత్తం పని భాగాలు ఖర్చు - మొత్తము (A+B+C+E)** | | | **1088.30** | **1722.79** | **1077.35** | **1132.54** |

| F. | | చట్టబద్ధమైన నిబంధనలు | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | వి.యం.సి | Seignorage ఛార్జీలు@ 2% | 21.77 | 34.46 | 21.55 | 22.65 |
| 2 | | యన్.ఏ.సి @ 0.1% | 1.11 | 1.76 | 1.10 | 1.16 |
| 3 | | జీఎస్టీ కేటాయింపు @ 12%. | 133.34 | 211.08 | 132.00 | 138.76 |
| 4 | | క్యూసి ఛార్జీలు @ 1.99% | 21.66 | 34.28 | 21.44 | 22.54 |
| 5 | | క్యూసి ఛార్జీలలో జీఎస్టీ @ 18% | 3.90 | 6.17 | 3.86 | 4.06 |
| | | వినియోగదారు ఛార్జీలు @0.15% | 1.63 | 2.58 | 1.62 | 1.70 |
| 6 | | Provision for U/f items of works | 27.21 | 43.07 | 26.93 | 28.80 |
| | | **ఉప మొత్తము (F)** | **210.61** | **333.40** | **208.49** | **219.67** |
| | | **వి.యం.సి భాగము – ఉప మొత్తము (E+F)** | **457.21** | **931.50** | **455.09** | **543.89** |
| | | **మొత్తము (A+B+C+D+E+F)** | **1298.91** | **2056.19** | **1285.84** | **1493.00** |

పై పట్టిక ప్రకారము, విజయవాడ నగరములో UASBR టెక్నాలజీతో పనిచేయుచున్న అజిత్ సింగ్ నగర్ నందలి 40 మరియు 20 యం.ఎల్.డి, జక్కంపూడి నందలి 20 యం.ఎల్.డి మరియు రామలింగేశ్వర నగర్ నందలి 20 యం.ఎల్.డి సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నందు (4 STPs) బయో గ్యాస్ ఉత్పత్తి కొరకు ప్లాంట్ల పునఃరుద్ధీకరణ చేపట్టి కార్బన్ ఉద్గారముల ఉత్పత్తి తగ్గించుటకు మరియు రామలింగేశ్వర నగర్ 20 యం.ఎల్.డి సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను NGT వారి తాజా నిబంధనల మేరకు పునర్వ్యవస్థీకరించుటకు అవసరమగు ప్రాజెక్ట్ విలువ రూ.14.93 కోట్లతో చేపట్టుటకు నిర్ణయించడమైనది. ఈ 14.93 కోట్లతో అవసరమగు నిధులను ఈ క్రింది విధముగా సమకూర్చుకొనుటకు ప్రతిపాదించడమైనది.

1) UNIDO వారి నిధులు ద్వారా – రూ.10.00 కోట్లు (రూ.1.42 యు.ఎస్ డాలర్లు)

2) విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల ద్వారా – రూ.4.93 కోట్లు

**మొత్తము = రూ.14.93 కోట్లు**

ఈ రూ.14.93 కోట్లతో చేపట్టబోవు పనుల వివరములు ఈ క్రింది విధముగా ప్రతిపాదించడమైనది.

| క్రమ సంఖ్య | వివరణ | మొత్తం రూ. కోట్లలో |
|---|---|---|
| 1 | కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి, విద్యుత్ ఉత్పత్తి కోసం UASBR టెక్నాలజీతో (అజిత్ సింగ్ నగర్, జక్కంపూడి, ఆర్ఎల్ నగర్) నాలుగు ఎస్టీపీ లలో బయో గ్యాస్ ఎనర్జీ ప్లాంట్లు పునఃరుద్ధీకరించుటకు మరియు మరమ్మతులు. | 2.11 |
| 2 | ఎన్‌జిటి మార్గదర్శకాలకు అనుగుణంగా ఆర్ఎల్ నగర్ ఎస్టీపీ ని అప్‌గ్రేడ్ చేయుట కొరకు. | 5.97 |
| 3 | మొదటి పురోగతి నివేదిక సమర్పించిన తరువాత తుది DPR మరియు కాంట్రాక్టర్ నియామకం కొరకు కన్సల్టెన్సీ ఫీజు. | 1.41 |
| 4 | క్యూసి ఛార్జీలు, Seignorage ఛార్జీలు మరియు మొదలైనవి. | 0.51 |
| | మొత్తం (UNIDO నిధులు) | **10.00** |
| 5 | ఆర్ఎల్ నగర్ 20 MLD ఎస్టీపీ అప్‌గ్రేడేషన్‌కు కొరకు వీ.ఎం.సీ ఖర్చు | 4.93 |
| | **మొత్తం ప్రాజెక్ట్ వ్యయం (కన్సల్టెన్సీ ఛార్జీలతో కలిపి)** | **14.93** |

కావున UNIDO వారి గ్లోబల్ ఎన్విరాన్‌మెంటల్ ఫెసిలిటీ (GEF) క్రింద సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలట్ (SCIAP) క్రింద విజయవాడ నగరములో రూ.14.93 కోట్ల రూపాయలతో చేపట్టబోవు ప్రాజెక్ట్ అనగా రామలింగేశ్వర నగర్ నందలి 20 యం.ఎల్.డి STP ను NGT వారి నిబంధనల మేరకు పునఃవ్యవస్థీకరించుటకు, నగరములో UASBR టెక్నాలజీతో పనిచేయుచున్న 4 STP ల నందు బయో గ్యాస్ వినియోగము కొరకు పునఃరుద్దీకరణ చేపట్టుటకు, తద్వారా కార్బన్ ఉద్గారముల ఉత్పత్తిని నియత్రించుటకు రూ.10.00 కోట్ల రూపాయల UNIDO వారి నిధులు, రూ.4.93 కోట్ల రూపాయలు నగరపాలక సంస్థ జనరల్ నిధులతో చేపట్టబోవు ప్రాజెక్టును మొదటిగా స్థాయి సంఘము వారి ఆమోదము కొరుచూ తయారు చేయబడిన ప్రీయాంబుల్ స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.

(ఆర్.సి. పి.డి-II-108174/2021)

28/28- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I, ఎ.ఇ.-3 పరిధిలో గల గవర్నమెంట్ స్కూల్స్ లో టాయిలెట్స్ రిపేరు మరియు రెనోవేషన్ వర్కును (స్వచ్ఛ భరత్ ఫండ్స్) లో పని చేయుటకు అంచనాలను రూపొందించవల్సిందిగా ఉన్నత అధికారుల ఆదేశించియున్నారు.

ఉన్నత అధికారులు ఆదేశము మేరకు సర్కిల్-I, ఎ.ఇ.-3 పరిధిలో గల గవర్నమెంట్ స్కూల్స్ లో టాయిలెట్స్ రిపేరు మరియు రెనోవేషన్ వర్కును రూ.16.73 లక్షలలొ, 2018-19 ఎస్.ఎస్.ఆర్ రేట్ల ప్రకారము అంచనాలు తయారు చేయుట జరిగినది.

సదరు పనికి సంబధించిన అంచనాలను రూ.16.73 లక్షలను స్వచ్ఛ భరత్ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా షార్ట్ టెండర్స్ పిలువగా M/s. BS Construction వారు అంచనా విలువ కన్న 4.00 % తక్కవకు టెండర్ వేయగా సదరు టెండర్ ఆమోదించిన పిదప పనిని ప్రారంభించి పూర్తి చేసియున్నారు.

కావున ఈ మొత్తమును రూ.16.73 లక్షలను అంచనా మొత్తము నందు పని పూర్తి చేసిన రూ.14.06 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ నిధుల నుండి సదరు కాంట్రాక్టర్ కు ఇచ్చుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది. (ఆర్.సి. E6-143651/2018)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయర్ గారికి,
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది.**28-06-2021

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.28-06-2021 సోమవారం సాయంత్రం గం.03-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.28-06-2021 సోమవారం సాయంత్రం గం.3.00 లకు జరిగిన**

**స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/1 | వాయిదా వేయడమైనది. |
| 2/2 | ఆమోదించడమైనది. |
| 3/3 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు సమర్పించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 4/4 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 5/5 | ఆమోదించడమైనది. |
| 6/6 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 7/7 | వాయిదా వేయుచూ దీనికి సంబంధించి డ్రైనేజ్ కనెక్షన్స్ యొక్క పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 8/8 | ఆమోదించడమైనది. |
| 9/9 | ఆమోదించడమైనది. |
| 10/10 | ర్యాటిఫై చేయడమైనది. |

| | |
|---|---|
| 11/11 | వాయిదా వేయడమైనది. |
| 12/12 | ఆమోదించడమైనది. |
| 13/13 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 14/14 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 15/15 | 6 నెలల కాలమునకు ఆమోదించడమైనది. |
| 16/16 | ఆమోదించడమైనది. |
| 17/17 | ఆఫీసు సూచన ఆమోదించుచూ, నగరపాలక సంస్థ M.S.C., లను కేసులు త్వరితగతిన పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 18/18 | ధృవీకరించడమైనది. |
| 19/19 | వాయిదా వేయడమైనది. |
| 20/20 | ఆమోదించడమైనది. |
| 21/21 | ఆమోదించుచూ, అంచనాలు కౌన్సిల్ ముందు వుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 22/22 | ఆమోదించడమైనది. |
| 23/23 | అంచనాలు ఆమోదించుచూ తీర్మానించడమైనది. |
| 24/24 | అంచనాలు ఆమోదించుచూ తీర్మానించడమైనది. |
| 25/25 | అంచనాలు ఆమోదించుచూ తీర్మానించడమైనది. |
| 26/26 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 27/27 | ఆమోదించుచూ, కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 28/28 | ఆమోదించడమైనది. |

సం./- రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘు చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.